www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 38 | బుధవారం | 11 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## ప్రైవేట్ పాటలు వద్దు- ప్రభుత్వ బడులే ముద్దు



3



### ప్రధాని మోదీ మరో

## సంచలన నిర్ణయం

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సాధించిన విజయాలు, 140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు, సమిష్టి భాగస్వామ్యంతో భారతదేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులను చూసిందని భారత 2లో..



### జీహెచ్ఎంసీ టీమ్స్

## హైడ్రాకు బదిలీ

తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో వర్షాకాలంలో తలెత్తే అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడంలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఇకపై ఈ బాధ్యతలను హైడ్రా పర్యవేక్షించనుంది. విపత్తు నిర్వహణకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు ఒకే గొడుగు కింద ఉండాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటివరకు సేవలందించిన మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను ఇకపై హైడ్రాకు అప్పగించినట్లు ఆయన మీడియాకు వివరించారు. గతంలో ఈ మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలపై సరైన 2లో..

### పలువురి మంత్రుల

# శాఖలు మారే అవకాశం!

- ఢిల్లీలో రెండో రోజూ సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు
- రాహుల్, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో భేటీ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలోని మంత్రుల శాఖల్లో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపుతోపాటు ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలనూ మార్చే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి రెండు రోజులుగా ఢిల్లీలో ఇదే అంశంపై అధిష్ఠానం పెద్దలతో విస్తృత చర్చలు జరుపుతున్నారు. సోమవారం ఢిల్లీకి వచ్చిన రేవంత్.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) కేసీ వేణుగోపాల్‌తో గంటకు పైగా చర్చించారు. తిరిగి మంగళవారం పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో రెండున్నర గంటలపాటు భేటీ అయ్యారు. ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా మంత్రుల శాఖల మార్పు పైనే చర్చించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సీఎం రేవంత్‌తో కలిపి మంత్రివర్గంలో ఇప్పటికే 12 మంది ఉండగా, కొత్తగా మరో ముగ్గురికి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. 2లో..

### సజ్జల చేసిన వ్యాఖ్యలపై

## షర్మిల ఫైర్




తొలిఅడుగు, అమరావతి : వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి మహిళల విషయంలో 'సంకరజాతి' అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలను ఏపీ 2లో..

# ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ..!




- నిబంధనలు బేఖాతర్
- ఖర్చులతో చదువులు భారం
- నర్సరీకి ఏడాదికి రూ.32వేలు!
- కాన్వెంట్లలో వసతులు అంతంతే..

ప్రైవేటు పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యనందించాల్సిన యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా విద్యతో వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




2లో..

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రవేట్ స్కూళ్లలో ఫీజులు భారీగా వసూలు చేస్తున్నారు. నర్సరీ నుంచి మొదలు పదో తగరతి వరకూ ఏటేటా రూ.వేలల్లో ఫీజు పెంచుతున్నారు. ఉత్తమ బోధన పేరిట తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు. వివిధ వసతులు,వస్తువులు తదితర కారణాలు చెప్పి నర్సరీ తరగతులకే రూ.18వేల నుంచి రూ.32వేలు తీసుకుంటున్నారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు డేస్కాలర్/హాస్టల్‌కు రూ.40వేల నుంచి రూ80వేలు తీసుకుంటున్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నా విద్యా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.తల్లిదండ్రులకు పిల్లల ఫీజులు తలకుమించిన భారంగా మారుతున్నాయి. అయినా విద్యా బోధనలో మాత్రం నాణ్యత పాటించడం లేదు. ఇన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చేందుకు తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు. దీన్నే ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు





### గవర్నర్, సీఎం మధ్య

## ముదురుతున్న వివాదం

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన ఇప్పుడు కర్ణాటక గవర్నర్, ముఖ్యమంత్రి మధ్య వివాదానికి దారితీసింది. విధాన సౌధలో జరిగిన కార్యక్రమాన్ని తాము ఏర్పాటు చేయలేదని ముఖ్యమంత్రి 2లో..

### ఏడాది పాటు

## నకిలీ పోలీస్ స్టేషన్



- నకిలీ యూనిఫాంలు, ఐడీ కార్డులతో పెట్రోలింగ్, దాడులు

తొలిఅడుగు, డెస్క్ : నకిలీ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసి, దాదాపు ఏడాది పాటు యథేచ్ఛగా అక్రమ కార్యకలాపాలు కొనసాగించిన షాకింగ్ ఘటన బీహార్‌లో వెలుగులోకి వచ్చింది. నిందితుడు 2లో..

### సినిమా షూటింగ్‌లకు ఇకపై

## సింగిల్ విండోలోనే అనుమతులు

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి సినీ నగరంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని అధికారులను కేబినెట్ ఉపసంఘం ఆదేశించింది. మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి. శ్రీధర్‌బాబులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సినీరంగ 2లో..



### ఇంజినీరింగ్ ప్రవేశాలపై

## కీలక సూచనలు



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో ఇంటర్ పూర్తి చేసి ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఉన్నత విద్యామండలి గుడ్ న్యూస్ చెప్పింది. జులై మొదటి వారంలో ఎప్ సెట్/ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు హైయర్ ఎడ్యూకేషన్ చైర్మన్ బాలకిష్టారెడ్డి 2లో..

# గవర్నర్, సీఎం మధ్య ముదురుతున్న వివాదం

సిద్ధరామయ్య ప్రకటించగా, దీనికి విరుద్ధంగా రాజ్‌భవన్ మరో ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌ను ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రే అధికారికంగా ఆహ్వానించారని రాజ్‌భవన్ వర్గాలు స్పష్టం చేశాయి. వాస్తవానికి, తొలుత ఆర్సీబీ జట్టుకు రాజ్‌భవన్‌లోనే ఆతిథ్యం ఇవ్వాలని భావించారు. ఈ విషయంపై గవర్నర్ కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సంప్రదించి, కార్యక్రమ సమన్వయం చూడాలని కోరింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వమే విధాన సౌధలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు సీఎస్ తెలియజేశారు.

"విధాన సౌధలో నిర్వహించే ఆర్సీబీ ఆటగాళ్ల అభినందన కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా గవర్నర్‌ను ముఖ్యమంత్రే అధికారికంగా ఆహ్వానించారు" అని రాజ్‌భవన్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఈ వ్యవహారంపై కర్ణాటక ప్రభుత్వం ఆచితూచి స్పందిస్తోంది. తొక్కిసలాట చిన్నస్వామి మైదానం వద్ద జరిగిందని, విధాన సౌధ వద్ద కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని ప్రభుత్వం చెబుతోంది. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నాయని ఆరోపించింది. "మా ప్రభుత్వం ఈ తొక్కిసలాట కేసును తీవ్రంగా పరిగణిస్తోంది" అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తెలిపారు. తాను ఈ కార్యక్రమానికి కేవలం ఆహ్వానితుడిని మాత్రమేనని, తొక్కిసలాట జరిగిన విషయం తనకు రెండు గంటలు ఆలస్యంగా తెలిసిందని చెబుతూ పోలీసుల సస్పెన్షన్‌ను సమర్థించుకున్నారు. విధాన సౌధలో జరిగిన వేడుకకు క్రికెట్ వర్గాల నుంచి ఆహ్వానం అందిందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున కాదని ఆయన పేర్కొన్నారు. చిన్నస్వామి మైదానం వద్ద జరిగిన కార్యక్రమానికి తనను ఆహ్వానించలేదని కూడా సీఎం స్పష్టం చేశారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ



మొదటి పేజీ తరువాయి

పిల్లలను చేర్చేందుకు తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు. దీన్నే ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు అనుకూలంగా మలుచుకుంటూ ఫీజులను ఏటికేడు రూ.వేలల్లో పెంచుతున్నాయి. సగటు కూలీ సైతం తామెంత కష్టపడైనా పిల్లలను ప్రైవేట్ సూళ్లలో చదివిస్తున్నారు. తాము పడుతున్న విధంగా భవిష్యత్తులో తమ పిల్లలు కష్టపడకూడదని ప్రైవేట్ విద్యకు మొగ్గు చూపుతున్నారు.సర్కారు బడుల్లో అన్నీ ఉచితంగా కల్పిస్తున్నా ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిట్ చేస్తున్నారు.ఏటేటా ప్రైవేటు విద్యా సంస్థలను పుట్టగొడుగుల్లా తెరుస్తున్నారు.తల్లిదండ్రులను ఆకర్షించేందుకు టెక్నో, డిజిటల్,ఇంటర్‌నేషనల్, సెంట్రల్ సిలబస్, ఫౌండేషన్ వంటి పేర్లు తగిలిస్తూ స్కూళ్లు ప్రారంభిస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం డొనేషన్లు లేకుండా అడ్మిషన్లు ఇవ్వాలి. ప్రభుత్వం నిర్ణయించిన మేకే ఏటా ఫీజులు తీసుకోవాలి. కానీ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు నిబంధనలను అస్సలు పాటించడం లేదు. వికారాబాద్, పరిగి, తాండూరు పట్టణాల్లోని దాదాపు అన్ని ప్రైవేట్ పాఠశాలలు అధిగ ఫీజులు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీకి గురిచేస్తున్నాయి. కొన్ని స్కూళ్లకయితే ప్రభుత్వ గుర్తింపు కూడా లేకుండానే నడిపిస్తున్నారు.కంప్యూటర్ ఫౌండేషన్, టెక్నో తదితర పేర్లు చెప్పి పోటీ ప్రపంచానికి తగిన విద్యా బోధన అందిస్తామంటూ భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు.ప్రైవేట్ స్కూళ్లలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చదువులకు రూ.18,000 నుంచి రూ.32,500వేల వరకు ఫీజు తీసుకుంటున్నారు. కార్పొరేట్ స్కూళ్లలో నర్సరీ సెక్షన్లలో అడ్మిషన్ ఫీజు రూ.5,000, ట్యూషన్(స్కూలు) ఫీజు రూ.12,000(మూడు టెర్మ్‌ల్లో), రెండు డ్రెస్సులు, ఒలింపియాడ్ పేరుతో రూ.10,000, బూట్లు, బ్యాగ్‌లకు రూ.3000 చొప్పున తీసుకుంటున్నారు. పట్టణాల్లోని ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తే ఫస్ట్ క్లాస్ నుంచి థర్డ్‌క్లాస్ వరకు ఏటా రూ.18,000 నుంచి రూ.36,000 వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. నాలుగో తరగతి నుంచి ఆరోతరగతి వరకు రూ.25,000–45,000 వసూలు చేస్తున్నారు. ఏడు నుంచి తొమ్మిదో తరగతి వరకు రూ.32.,000 నుంచి రూ.70,000 వరకు వసూలు చేస్తున్నారు.పదో తరగతికి రూ.40,000 నుంచి రూ80,000 వరకు తీసుకుంటున్నారు. ఇవికాక తరగతుల వారీగా స్కూల్ డొనేషన్ పేరిట మరిన్ని డబ్బులు వసూలు చేస్తున్నారు. నర్సరీ నుంచి టెన్త్ వరకు స్టడీ మెటీరియల్ రూ.వెయ్యి నుంచి రూ.6,500 వరకు వసూలు చేస్తున్నారు. భారీగా ఫీజులు వసూలు చేసే కాన్వెంట్ స్కూళ్లలో సైతం విద్యార్థులకు కనీస వసతులు కల్పించడం లేదు. బోధనకు అర్హులైన ఉపాధ్యాయులు, బోధన పరికరాలు, ఫర్నిచర్, ఆటస్థలం, గ్రంథాలయం, కంప్యూటర్/సైన్స్ ల్యాబ్‌లు, శుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటివి ఎక్కడా కన్పించవు. ఇక్కడ సైతం ప్రభుత్వ స్కూళ్లలో ఉండే విధంగానే అరకొర వసతులే ఉంటున్నాయి. ఒక్కో సెక్షన్‌లో 40 నుంచి 50 మంది విద్యార్థులు ఉంటున్నారు. ప్రతీ విద్యార్థిపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధపెట్టే ఆస్కారం లేకుండా పోతోంది. వసతులు కల్పించకున్నా ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లకు అనుమతులిస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులకు ఇబ్బందులకు గురిచేస్తోంది.శబ్దకాలుష్యం తీవ్రంగా ఉండే రోడ్ల పక్కన చిన్నచిన్న అద్దె ఇళ్లలో స్కూళ్లు నడుస్తున్నాయి. టీచర్లకు బీఈడీ/డీఈడీ వంటి శిక్షణ కోర్సు లేకున్నా తక్కువ వేతనంతో పెట్టుకొని బోధన సాగిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజుల వసూలుపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఏడాది పాటు నకిలీ పోలీస్ స్టేషన్

మొదటి పేజీ తరువాయి

రాహుల్‌కుమార్ షా పూర్ణియా జిల్లా పరిధిలోని మోహని గ్రామంలో ఈ నకిలీ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశాడు. గ్రామీణ రక్షాదళ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ స్థానిక యువతను నమ్మించి వారి నుంచి లక్షల రూపాయలు వసూలు చేశాడు. కానిస్టేబుల్, చౌకీదార్ వంటి పోస్టుల పేరుతో ఈ అక్రమ నియామకాలు చేపట్టాడు. ఒక్కో యువకుడి నుంచి రూ. 2,500 నుంచి రూ. 5,000 వరకు దండుకున్నట్టు తెలుస్తోంది. ఇలా డబ్బులు చెల్లించిన వారికి పోలీసు యూనిఫాంలు, లాఠీలు, నకిలీ గుర్తింపు కార్డులు కూడా అందజేశాడు. వారితో గ్రామాల్లో పెట్రోలింగ్ చేయించడం, మద్యం అక్రమ రవాణాపై దాడులు నిర్వహించడం వంటి పనులు చేయించాడు. ఈ దాడుల ద్వారా వచ్చిన డబ్బులో కొంత భాగం తాను ఉంచుకుని, మిగిలిన మొత్తాన్ని తన కింద పనిచేస్తున్న నకిలీ ఉద్యోగులకు పంచిపెట్టేవాడు. అంతేకాకుండా, అక్రమ రవాణాదారుల నుంచి స్వాధీనం చేసుకున్న మద్యాన్ని లంచాలు తీసుకుని తిరిగి వారికే అప్పగించేవాడు. దాదాపు ఏడాది పాటు ఈ నకిలీ పోలీసుల దందా ఎలాంటి ఆటంకం లేకుండా సాగింది. అయితే, ఇటీవల ఈ వ్యవహారం గుట్టు రట్టవడంతో ప్రధాన సూత్రధారి అయిన రాహుల్‌కుమార్ షా పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

# సజ్జల చేసిన వ్యాఖ్యలపై షర్మిల ఫైర్

మొదటి పేజీ తరువాయి

పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. సజ్జల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ, మహిళలను కించపరిచేలా సజ్జల మాట్లాడటం ఆయన మూర?త్వానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. వైసీపీ పదే పదే తప్పులు చేస్తోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల తనపై జరిగిన సోషల్ మీడియా దాడిని కూడా ప్రస్తావించారు. "సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా తీవ్రమైన దుష్ప్రచారం చేశారు. నేను వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెనని, ఒక మహిళనని కూడా చూడకుండా నన్ను కించపరిచారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అందరినీ తన అక్కాచెల్లెళ్లుగా సంబోధిస్తారని, కానీ ఆయన సొంత చెల్లికే కనీస మర్యాద దక్కడం లేదని విమర్శించారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని ఇతర మహిళలను ఆయన ఎలా గౌరవిస్తారని షర్మిల ప్రశ్నించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతల తీరుపై కూడా షర్మిల తన అసహనాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఒక మహాసముద్రంతో పోల్చిన ఆమె, అందులో మంచి వ్యక్తులతో పాటు కొంత చెత్త కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. "పార్టీ అభివృద్ధి పథంలో పయనిస్తుంటే, కొందరు దాన్ని కిందికి లాగే ప్రయత్నం చేస్తున్నారు. వారే పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతున్నారు" అని అన్నారు. పార్టీలో క్రమశిక్షణా కమిటీ ఉందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సొంత పార్టీపైనే దుష్ప్రచారం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని షర్మిల స్పష్టం చేశారు.

# ప్రధాని మోదీ మరో సంచలన నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సమిష్టి విజయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడంతో పాటు, ప్రజల మనస్సులలోని సుపరిపాలనను పరీక్షించాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా నమో యాప్‌లో 15 ప్రశ్నలతో కూడిన జన్–మాన్ సర్వే ప్రారంభించారు. వివిధ రంగాలకు సంబంధించిన ఈ ప్రశ్నలకు సమాధానాలను ఉపయోగించి, మోదీ ప్రభుత్వం ప్రజల పరీక్షను ఎంత బాగా ఎదుర్కొనిందో తెలుసుకుంటారు. గత 11 సంవత్స రాలుగా జరిగిన సంక్షేమ, అభివృద్ధి పట్ల తన భావాలను, విశ్వాసాన్ని సోషల్ మీడియా పై పోస్ట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన, పరివర్తనపై స్పష్టమైన దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే సూత్రాలతో మార్గనిర్దేశం చేసిన ఎన్డీఏ ప్రభుత్వం వేగం, స్థాయి, సున్నితత్వంతో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల కేంద్రీకృత, సమ్మిళిత, సమగ్ర పురోగతిపై దృష్టి కేంద్రీకరించింది. నేడు, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు, వర్తమాన పరిస్థితులు, డిజిటల్ ఆవిష్కరణ వంటి కీలక అంశాలపై ప్రపంచ స్వరంగా భారత్ మారింది. "సమిష్టి విజయం పట్ల గర్విస్తున్నాము. అదే సమయంలో, అభివృ ద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే ఆశ, విశ్వాసం, కొత్త సంకల్పంతో మేము ముందుకు సాగుతున్నామని" ప్రధాని

# పలువురి మంత్రుల శాఖలు మారే అవకాశం!

మొదటి పేజీ తరువాయి

దీంతో కొత్త మంత్రులకు ఏ శాఖలు కేటాయించాలనే అంశంపై నిర్ణయించేందుకుగాను.. ప్రస్తుత ఎవరెవరివద్ద ఏయే మంత్రిత్వ శాఖలు ఉన్నాయనే దానిపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులెవరు వారి పనితీరు ఎలా ఉంది అనే విషయాలపై రేవంత్‌రెడ్డిని రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆర్థిక, నీటిపారుదల, రెవెన్యూ తదితర ప్రధాన శాఖల పనితీరు ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్టు తెలిసింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ ఇప్పటికే మంత్రులందరి పనితీరుపై అధిష్ఠానానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. కాగా, ఇటీవల జరిగిన విస్తరణలో మంత్రివర్గంలో చోటు దక్కుతుందని ఆశించి, నిరాశ చెందిన వారి గురించీ అధిష్ఠానంతో రేవంత్ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. దీంతోపాటు ఇటీవల ప్రకటించిన పీసీసీ పదవులు, పెండింగ్‌లో ఉన్న వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం. ఓవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండురోజులుగా ఢిల్లీలోనే ఉండి.. అధిష్ఠానం పెద్దలతో వరుసగా సమావేశం కాగా, మంగళవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుటాహుటిన హస్తినకు వచ్చారు. దీంతో ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే.. మంత్రుల శాఖల్లో మార్పులు భారీగానే ఉండే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై రెండు బహిరంగ సభలు నిర్వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. ఈ సభలకు హాజరు కావాల్సిందిగా రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేలను రేవంత్‌రెడ్డి కోరగా.. వారిద్దరూ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. అలాగే,



11 ఏళ్ల నరేంద్రమోదీ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్‌రెడ్డికి రాహుల్‌గాంధీ సూచించినట్టు సమాచారం. కాగా, ఇందిరా భవన్‌లో అధిష్ఠానం పెద్దలతో సమావేశం ముగిసిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నేరుగా తన అధికారిక నివాసానికి చేరుకున్నారు. అనంతరం సాయంత్రం సునీల్ కనుగోలుతో రేవంత్ సుదీర్ఘంగా సమావేశమైనట్లు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ పనితీరు తదితర అంశాలపై వీరి మధ్య కీలక చర్చ జరిగినట్టు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

# సినిమా షూటింగ్‌లకు ఇకపై సింగిల్ విండోలోనే అనుమతులు

మొదటి పేజీ తరువాయి

ప్రముఖులు, అధికారులతో సమావేశమై కీలక అంశాలపై చర్చించింది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. సినిమా షూటింగ్‌లకు అవసరమైన పోలీస్, ఫైర్, మున్సిపాలిటీ వంటి వివిధ శాఖల అనుమతులన్నీ ఒకేచోట, సింగిల్ విండో పద్ధతిలో లభించేలా చూడాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. ఈ అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో (ఎఫ్‌డీసీ) ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు

# జీహెచ్‌ఎంసీ టీమ్స్ హైడ్రాకు బదిలీ

మొదటి పేజీ తరువాయి

రంగనాథ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర పరిధిలో దాదాపు 300 ప్రాంతాల్లో వర్షం కురిసినప్పుడు వరద నీరు నిలిచిపోతోందని ఆయన తెలిపారు. "చెరువులు, నాలాల్లోకి వరద నీటిని మళ్లించే వ్యవస్థ కూడా గతంలో సమర్థవంతంగా పనిచేయలేదు. ఈ కారణంగా అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యేవి" అని రంగనాథ్ పేర్కొన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు, వరద నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ చేపట్టాల్సిన చర్యలపై ఒక ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. "ఈ ఏడాది వర్షాకాలంలో నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటాం" అని రంగనాథ్ హామీ ఇచ్చారు.

# ఇంజినీరింగ్ ప్రవేశాలపై కీలక సూచనలు

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. ఏఐసీటీయూ సూచనల మేరకు ఆగస్టు 14 నుంచి ఇంజినీరింగ్ క్లాసులు ప్రారంభం కావాల్సి ఉన్నందున జులైలో కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి చెప్పారు. జేఈఈ కౌన్సిలింగ్ కాకుండా రాష్ట్రంలో ఎప్ సెట్ కౌన్సిలింగ్ ప్రారంభించలేమని తెలిపారు. ఇంజినీరింగ్ చదవాలనుకునే విద్యార్థుల కోసం కౌన్సిలింగ్ పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకంటున్నట్లు ఉన్నత విద్య మండలి చెప్పింది. టెలికాల్ సౌకర్యం ఎర్పాటు చేసి విద్యార్థుల అనుమానాలు నివృత్తి చేయనున్నట్లు చైర్మన వెల్లడించారు. అంతేకాకుండా రెండురోజుల పాటు మాక్ కౌన్సిలింగ్ కూడా నిర్వహించి ఎక్కడా విద్యార్థులకు వారి ర్యాంకుల ఆధారంగా సీటు దొరికే అవకాశం ఉందో అవగాహన కల్పిస్తామన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# పీవీ కాలనీ కి నిఘా పెంచండి

- అల్లరి మూకలను, దొంగతనాల నియంత్రణ అవసరం
- సింగరేణి కార్మికులకు భరోసా కల్పించండి




తొలిఅడుగు, మణుగూరు, జూన్ 10 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి మణుగూరు ఏరియా కార్మిక ప్రాంతమైన పివి కాలనీ మల్లారంలో పోలీస్ కంట్రోల్ రూమును పునరుద్ధరించాలని కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులు కాలనీవాసులు నూతన సిఐ గారిని కోరుతున్నారు గడిచిన మాసం మొత్తంలో ఏం సి కోటర్స్ నందు వరుస దొంగతనాలు జరగడం కార్మిక కుటుంబాలు భయాందోళన గురవుతున్నారు. గతంలో పోలీస్ కంట్రోల్ రూమ్ ఉండడం వల్ల ఆకతాయిలా అల్లరి చేష్టలు గంజాయి బ్యాచులకు దొంగతనాలకు చెక్ పెట్టడం జరిగిందని తిరిగి మరల దొంగతనాలు ఎక్కువ కావడం జరుగుతుందని కార్మికులు వాపోతున్నారు. తక్షణమే పోలీస్ శాఖ వారు కంట్రోల్ రూమ్ తిరిగి ఓపెన్ చేయవలసిందిగా యజమాన్యం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఇప్పటికే సింగరేణి యాజమాన్యం సీసీ కెమెరాలు నిఘాను ఏర్పాటుతోపాటు ఎస్ ఎన్ పి సి సిబ్బందితో తరచూ రాత్రిపూట పెట్రోలింగ్ పెంచారు. పోలీసు వారు కూడా తిరిగి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తే ఆకతాయిలకు దొంగతనాలకు గంజాయిలకు అదుపులోకి తీసుకోవచ్చని కాలనీ వాసులు మొరపెట్టుకుంటున్నారు. కాలనీ వెల్ఫేర్ కమిటీ కూడా దీనిపై యజమాన్యం దృష్టికి పోలీస్ శాఖ దృష్టికి తీసుకు పోయినట్లు తెలుస్తుంది. దీనిపై కార్మిక సంఘాల నేతలు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ కు ఫిర్యాదు చేశారు.

# మణుగూరులో నిరుద్యోగుల కొరకు జాబ్ మేళా నిర్వహించాలి.

- ఈపీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి
- హైదరాబాదులో జిఎం కోఆర్డినేషన్ యస్ డి మహబూబ్ సుభానికి ఆపరేటర్ల వినతి



తొలిఅడుగు, మణుగూరు, జూన్ 10 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం నిరుద్యోగుల ఉపాధి కొరకు మణుగూరులో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించాలని మరియు ఈపీ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలన కోరుతూ హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం నాడు జిఎం కో-ఆర్డినేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్ డి మహబూబ్ సుభానికి వినతి పత్రం అందజేసినట్లు గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో గోదావరిఖని మరియు వైరాలలో నిర్వహించిన జాబ్ మేళా అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి దొరికిందని భూ నిర్వాసితులకు, సింగరేణి డిపెండెంట్ లకు మరియు స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా మణుగూరులో కూడా జాబ్ మేళా నిర్వహించాలని సింగరేణి సిఎండి బలరాం స్పందించాలని కోరారు అదేవిధంగా గోదావరిఖని, శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్, భూపాలపల్లి ఇలా ఇతర సుదూర ప్రాంతాలకు చెందిన అనేకమంది ఆపరేటర్లు మణుగూరు ఏరియా ఓసి గనులలో పనిచేస్తున్నారని వారి కుటుంబాలు తల్లిదండ్రులు భార్య పిల్లలు అక్కడే స్థానికంగా ఉండటంతో వీరు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయా ప్రాంతాల నుండి మణుగూరు తరచూ రాకపోకల కొనసాగించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో విధులకు గైర్హాజరు కావాల్సి వస్తోందన్నారు. దీని ప్రభావం ఉత్పత్తిపై కూడా పడుతోందని వారి స్వగ్రామాలకు బదిలీ చేయాలని అనేకమంది యాజమాన్యానికి దరఖాస్తు కూడా చేసుకున్నారని దీనికి పరిష్కారం మార్గంగా మణుగూరుకు చెందిన అనేకమంది డిపెండెంట్ లు ఇతర ప్రాంతాలలో పనిచేస్తున్నారనీ. ఇందులో అనేకమందికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తగు అర్హతలు ఉన్నవారు కూడా ఉన్నారనీ అనగా హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నవారు కూడా ఉన్నారనీ. ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులను స్వీకరించి ఆపరేటర్లుగా వీరికి టిటిసి లో శిక్షణ ఇప్పించి మణుగూరు లోనే పోస్టింగ్ ఇవ్వడం ద్వారా ఆపరేటర్ల కొరత సమస్య పరిష్కారం అవుతుందన్నారు. వీరు,వారు కూడా తమ స్వ స్థలాలలో తమ తల్లిదండ్రులతో భార్యాపిల్లలతో ఉండే అవకాశం కూడా ఉంటుందనీ తాము చేస్తున్న ఈ సూచన పట్ల సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించారని కోరారు. అలాగే ఆపరేటర్ల సరిపడే జాబ్, ప్రమోషన్ పాలసీ అమలు తదితర సమస్యలపై కూడా యాజమాన్యం స్పందించి పరిశీలించాలని కోరారు.

# కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం : రవీందర్ యాదవ్

- ప్రతిపక్ష నేతల గొంతు నొక్కేలా కాంగ్రెస్ సర్కార్ కుట్రలు
- కేటీఆర్ తో రవీందర్ యాదవ్ భేటీ
- శేరిలింగంపల్లిలోని తాజా పరిస్థితులపై కేటీఆర్ ఆరా
- కేటీఆర్ కు శ్రీవారి ప్రసాదం అందజేసిన రవీందర్ యాదవ్
- పార్టీ కార్యక్రమాలను సక్సెస్ చేయడంపై రవీందర్ యాదవ్ కు అభినందన




శేరిలింగంపల్లి, తొలిఅడుగు: భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. కేటీఆర్ విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఆయన నివాసంలో మంగళవారం భేటీ అయ్యారు. అదే విధంగా రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారి నుంచి తెచ్చిన ప్రసాదాన్ని కేటీఆర్ కి అందజేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకుని హైదరాబాద్ వచ్చిన అనంతరం కేటీఆర్ ను ఆయన నివాసంలో కలిసి అందజేసినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రవీందర్ యాదవ్ ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలు, పార్టీ కార్యకర్తలకు సంబంధించి రవీందర్ యాదవ్ ను అడిగారు. కాంగ్రెస్ సర్కార్ తీరుపై శేరిలింగంపల్లిలో బలంగా పోరాడుతున్నట్లుగా రవీందర్ యాదవ్ కేటీఆర్ కు వివరించారు. స్థానిక సమస్యలపై నిత్యం ప్రశ్నిస్తూ జనం పక్షాన పోరాటం చేస్తున్నట్లు వివరించారు. అంతేకాదు పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకువెళ్తున్నట్లుగా చెప్పినట్లు తెలిపారు. రవీందర్ యాదవ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారన్నారు. మరింత ముందుకు దూసుకువెళ్లాలని కేటీఆర్ సూచించారని రవీందర్ యాదవ్ చెప్పారు. అనంతరం రవీందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలు చేస్తుందన్నారు. హైదరాబాద్ ఇమేజ్ ను అంతర్జాతీయ స్థాయిలో పెంచడంలో కాంగ్రెస్ విఫలం అయ్యిందన్నారు. కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం సాగిందని రవీందర్ యాదవ్ కొనియాడారు. కేసీఆర్ ను కావాలని బదనాం చేసే కుట్రలు సాగవన్నారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రెట్టింపు స్పీడుతో బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్తు లో స్థానిక సంస్థలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లోనూ బీఆర్ఎస్సే విజయం సాధించడం ఖాయమన్నారు. సబ్బండ వర్గాలు కేసీఆర్ పాలననే గుర్తు చేసుకుంటున్నాయన్నారు. పల్లె నుంచి పట్టణాల దాకా ప్రతీ గడప కేసీఆర్ కోసం ఎదురుచూస్తుందన్నారు.

# ప్రైవేట్ పాటలు వద్దు- ప్రభుత్వ బడులే ముద్దు

తొలిఅడుగు, జనగాం, జూన్ 10 : జనగామ రూరల్: గానుగుపహాడ్, వడ్లకొండ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో ఐసిడిఎస్ పిలుపుమేరకు అమ్మ- మాట అంగన్వాడి బాట అనే నినాదంతో గ్రామంలో వాడవాడనా ర్యాలీ నిర్వహించి ప్రవేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు అంటూ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వడ్లకొండ లో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాములు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ బడులలోనే విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు తల్లిదండ్రులు వాళ్ళ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలంటే ప్రభుత్వ బల్లోనే చేర్పించాలన్నారు ప్రభుత్వ బలల్లో చదువుకున్న విద్యార్థులకు ఉన్నతమైన స్థాయిలో గౌరవం దక్కుతుందని భవిష్యత్తులో వాళ్ళు అనుకున్న స్థాయిని చేరుకుంటారన్నారు ప్రైవేట్ విద్యా వ్యవస్థ అనేది ఒక దోపిడీ కి నిదర్శనం అన్నారు భట్టి సిస్టం ద్వారా ర్యాంకుల కోసమే చూస్తారని విద్యార్థుల భవిష్యత్తు ఎటుపోయిన సంబంధం లేదన్నారు కాబట్టి తల్లిదండ్రులు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని దానికి మొదటి మెట్టుగా అంగన్వాడీ నుంచి విద్యను ప్రారంభించాలన్నారు కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్ బడిలో చేర్పించడం వల్ల పౌష్టికాహారం కూడా లభిస్తుందని తద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో విద్యలో ముందుకు పోయే అవకాశాలు దీటుగా ఉన్నాయన్నారు ఆరోగ్యం బాగుంటేనే ఎన్ని పనులైనా చేసుకోవచ్చని తల్లిదండ్రులు పిల్లల బాగోగులు ఎప్పటికప్పుడు చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ దడిగ పద్మ,లక్ష్మి,కక్కర్ల శ్రీదేవి,గుగులోతు అరుణ, ప్రభుత్వ ఉపాధ్యాయులు యు శ్రీధర్, పద్మజ , ఆయా లక్ష్మి, గ్రామస్తులు కన్నబోయిన యాదమ్మ అండాలు లక్ష్మి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



- ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత పిలుపునిచ్చారు

# చీటకోడూరు గ్రామంలో రేణుక ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

తొలిఅడుగు, జనగాం, జూన్ 10 : భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తికొని వెళ్తున్న మహిళలతో ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆప్యాయంగా పలకరించిన సంతోష దృశ్యం. గ్రామాభివృద్ధి, పంటల పరిపుష్టి, ప్రజల శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థిస్తూ జరిగిన ఈ శ్రద్ధ, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటింది. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరికీ సుఖ శాంతులు చేకూరాలని కోరుకుంటూ...జనగామ నియోజకవర్గం గ్రామ ప్రజలందరినీ అమ్మవారు చల్లగా చూడాలి.. సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలి.. జనగామ మండలం చీటకోడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరినీ అమ్మవారు కాపాడాలి..సుఖసంతోషాలతో ఉండే లా దీవించాలి. పాడిపంటలు బాగా పండాలని, వచ్చే వానాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసేలా ఆ తల్లిని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నానని తెలిపారు. మహిళలతో ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిచీటకోడూరు గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా, అమ్మవారికి బోనాలు ఎత్తుకుని వెళ్తున్న మహిళలతో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. బోనాల ఉత్సవంలో పాల్గొంటున్న వారి భక్తి, సంప్రదాయానికి అద్భుతమైన నిదర్శనంగా ఇవి నిలుస్తున్నాయని ప్రశంసించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరాలని, గ్రామానికి పాడిపంటలతో పాటు అభివృద్ధి వరాలుగా వరించాలని ఆకాంక్షించారు.



- వచ్చే వానాకాలంలో సమృద్ధిగా వర్షాలు పడాలి
- పాడిపంటలు బాగా సమృద్ధిగా పండాలి..
- చీటకోడూరులో రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి


# సామాజిక న్యాయం... కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- దళితులకు మంత్రివర్గంలో పెద్దపీట వేసిన సీఎం రేవంత్ రెడ్డి
- పిసిసి కార్యవర్గంలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 10 : రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల మెప్పు పొందుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దళితులు, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుండగా ఇందుకు ఇటీవల ఏర్పాటు చేసిన మంత్రివర్గం, పిసిసి కార్యవర్గాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో ఒకటి రెండు శాతం ఉన్న కులాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇవ్వగా, అందుకు భిన్నంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దళితులు బీసీలకు పెద్దపీట వేసినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా చారిత్రాత్మక నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతున్న సీఎం రేవంత్ రెడ్డి మరింత ఉత్సాహంతో కొత్త కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉచిత బస్సు సౌకర్యం, రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, పేదలకు ఒకేసారి మూడు నెలల ఉచిత బియ్యం అందజేత వంటి కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి బయట పెడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేక కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత కొత్త కొత్త డ్రామాలకు తెరలేపుతున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నో ఆశలతో నమ్మి ఓటేసిన గజ్వేల్ ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్ తన పార్టీ ఎమ్మెల్యే చనిపోతే మాత్రం పరామర్శకు వెళ్లినట్లు వివరించారు.

# బీజేపీతోనే అభివృద్ధి దిశగా భారత్



తొలిఅడుగు, జనగాం, జూన్ 10 : జనగామ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పాలన గడిచిన నేపథ్యంలో వారి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సౌద రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ 11 సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని 99% దేశంలో రోడ్ల కనెక్టివిటీ మరియు గరీబ్ కళ్యాణ్ యోజన కింద 81 కోట్ల ప్రజలకు నిత్యావసర వస్తువులు బియ్యం అందించడం జరిగిందని ఆయుష్మాన్ భారత్ ద్వారా 9 కోట్ల వృద్ధులకు లబ్ధి చేకూరిందని దీనికి 40. 71 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయడం జరిగిందని అమృత్ పథకాలు రైల్వేస్టేషన్లో ఆధునికరణ తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేయడం జరుగుతుందని అందులో జనగామ జిల్లా కేంద్రంలోరైల్వే స్టేషన్ కు 25 కోట్ల రూపాయలను కేంద్రం విడుదల చేసిందని మిగతా నిధులు క్రమ పద్ధతిన విడుదల కావడం జరుగుతుందని అదేవిధంగా భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాలుగో స్థానానికి చేర్చడం జరిగిందని అదేవిధంగా హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముని ఆలయం అయోధ్యలో నిర్మించి హిందువుల మనోభావాలను గౌరవించిందని మహిళలకు కేంద్ర ప్రభుత్వం 33% శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళల గౌరవాన్ని పెంచారని దేశ భద్రత విషయంలో సింధూర్ ఆపరేషన్ ద్వారా పాకిస్తాను భారత్ ముందు మోకాళ్లపై నిల్చోపెట్టారని ఈ విధంగా 11 సంవత్సరాల పాలన సంక్షేమము అభివృద్ధి భద్రత రాజీ లేకుండా ప్రధాని నరేంద్ర మోడీ పోరాటం చేస్తున్నారని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే పరిస్థితిలో లేదని నిరుద్యోగ భృతి అందని ద్రాక్ష గానే మిగిలిపోయిందని మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని మాట తప్పారని రైతుబంధు విఫలమయ్యారని ఈ విధంగా అన్ని రంగాల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు భాజపా ఆధ్వర్యంలో పోరాటం చేస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలోబిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్ పార్లమెంటు కో కన్వీనర్ కొంతమంది శ్రీనివాస్ డాక్టర్ కర్నూల్ బిక్షపతి జిల్లా ఉపాధ్యక్షుడు దేవర ఎల్లయ్య జిల్లా నాయకులు భాగాల నవీన్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్ చిల్పూర్ మండల అధ్యక్షులు గంటి ఉపేందర్ జిల్లా మరియు పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# కక్ష సాధింపు రాజకీయాలను రేవంత్ రెడ్డి మానుకోవాలి



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 10 : తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో భారతదేశంలోని నెంబర్ వన్ గా ఉంచిన అభివృద్ధి ప్రదాత రైతు బాంధవుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి భారతదేశంలోని అన్ని పార్టీలను ఏకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు అలాంటి నాయకునికి కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత అధికారాన్ని చేపట్టి ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాలేశ్వరం కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ లాంటి ఎన్నో రకాల ప్రాజెక్టుల నిర్మాణం చేసి కోటి ఎకరాల తెలంగాణ మాగానిగా మార్చిన కెసిఆర్ గారికి కాంగ్రెస్ కమీషన్ నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజ్యం చేయడానికి రైతుల యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి రైతుబంధు రైతు బీమా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వడం మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గడపకు త్రాగునీరు అందించిన కెసిఆర్ కు కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేసిన కేసీఆర్ గారికి నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు . కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కక్ష కట్టి రేవంత్ రెడ్డి నన్ను జైల్లో అప్పట్లో పెట్టినందుకు ఇప్పుడు నేను కక్ష తీసుకుంటాను అనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సాధకుని పై కోటి ఎకరాల తెలంగాణ మగాన్ని చేసిన రైతు బాంధవునిపై అభివృద్ధి సంక్షేమాన్ని భారతదేశంలోని ముందు వరుసలో ఉంచిన అభివృద్ధి ప్రధాతపై కాంగ్రెస్ కమిషన్ నోటీసులు ఇవ్వడం విచారించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది యావత్ తెలంగాణ ప్రజలు యావద్ దేశ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.కక్ష సాధింపు రాజకీయాలను రేవంత్ రెడ్డి మానుకోవాలని హెచ్చరించారు .కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందడానికి ఇలాంటి నోటీసులు ఇవ్వడాని ఖండించారు .రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక హామీలను తుంగలో తొక్కి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజల ఆలోచనలను పక్కదో పట్టిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ రేవంత్ రెడ్డి అసమర్థ పాలన తెలంగాణ రాష్ట్రంలో కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు మీకు దమ్ము ధైర్యం ఉంటే కాలేశ్వరం ప్రాజెక్టులో ఎక్కడ అవినీతి జరిగిందో తెలుపాలన్నారు కెసిఆర్ కుటుంబం పై హరీష్ రావు పై నోటీసులు ఇచ్చి మానసిక ధైర్యాన్ని కృంగ తీయడానికి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను కప్పిపుచ్చుకోవడానికి, రేవంత్ రెడ్డి ఉనికిని కాపాడుకోవడానికి, కాలయాపన చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కేసీఆర్ లాంటి నాయకునికి నోటీసులు ఇవ్వడాని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు తెలంగాణ సాధించిన తర్వాత ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కోటి మాగారినిగా చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసిన తర్వాతనే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మేట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి భారతదేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు దానికి కారణం కేసీఆర్ అన్నారు. కెసిఆర్ కు ఎన్ని నోటీసులు ఇచ్చిన ఎన్నో రకాల ఇబ్బందులు పెట్టిన కేసీఆర్ ఎవరికి భయపడరని, నిజాయితీకి నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం కేసీఆర్ అని తెలిపారు, కేసీఆర్ కి ఇచ్చిన కమిషన్ నోటీసులకు కేసీఆర్ హాజరవుతారు అన్నారు. కెసిఆర్ కి కాంగ్రెస్ ఇచ్చిన కమిషన్ నోటీసులకు హాజరు కాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మళ్ళీ ఆరు మాసాలు ప్రజల మనసును మరల్చి డైవర్షన్ రాజకీయాలు చేసి రాజకీయ లబ్ధి పొందాలన్నాది కాంగ్రెస్ నైజమాని తెలిపారు. కాలం వెళ్లబుచ్చడానికి ఇలాంటి నోటీసులు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంత కష్టపడ్డారో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో భారత దేశంలో నెంబర్ వన్ గా ఉండడానికి కూడా కేసీఆర్ అంతే కష్టపడ్డారని తెలంగాణ రాష్ట్ర ప్రజలు భారతదేశంలో ఆదర్శంగా ఉండాలని తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే ధనిక రాష్ట్రంగా మారాలని సబండ వర్గాలకు పెద్దపీట వేస్తూ తెలంగాణ రాష్ట్ర రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మంత్రులు ముఖ్యమంత్రి ఢిల్లీకి గులాములుగా మారి డబ్బు సంచులను ఢిల్లీ బాసులకు తరలిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆర్థిక పరిస్థితులను దివాలా తీస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి లాగుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీయించిన అసమర్ధ ముఖ్యమంత్రి అసమర్థ ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలుగా కృషిచేసి తెలంగాణ ప్రజల కోసం పరితపించే నాయకుడు కేసీఆర్ అన్నారు. హరీష్ రావు గారు కాలేశ్వరం ప్రాజెక్టు కోసం క్లుప్తమైన సమాచారంతో కాలేశ్వరం ప్రాజెక్టుపైప్రతి అంశాన్ని క్లుప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియజేశారని తెలిపారు కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ ముఖ్యమంత్రి మాట్లాడడం చాలా దారుణం అన్నారు కమిషన్ ముందు హరీష్ రావు వాస్తవాలను చెప్పారన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో మహారాష్ట్రలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని ఉమ్మడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సహకరించలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దిగజారు మాటలను మానుకోవాలని హితవు పలికారు. ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలను అమలు కాని 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే స్కాములు అవినీతి అక్రమాలు భూకబ్జాలు సెటిల్మెంట్లు అని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మార్క్ డెవలప్మెంట్ ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీర, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, ఎంపీపీ పండు గౌడ్, జడ్పిటిసి రామచంద్రం, ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ అమరేందర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు నాగరాజు బాల్రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, ఆంజనేయులు, నర్సింగరావు, నరేష్ గుప్తా, సతీష్ చారి,అహ్మద్, స్వామి చారి, పెద్దంగుల శ్రీనివాస్, రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి ఐలయ్య తదితరులున్నారు.

# నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ శ్రీను నాయక్



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 10 : షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నీరు పేదలకు ఇల్లు లేని పేదలకు ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షాద్నగర్ నియోజకవర్గం కన్వీనర్ శీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన ప్రకటనలో తెలిపారు షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని అనేక గ్రామాల్లో ఇల్లు ఉన్నవారికి ఇంద్రమ్మ ఇండ్లను ఇచ్చి కట్టుకోండి అంటే ఎలా కట్టుకుంటారని అధికారులను ఆయన ప్రశ్నించారు ఇల్లు లేని వారికే ఇల్లు ఇచ్చి కట్టుకోండి అంటే కట్టుకుంటారు తప్ప ఇల్లు ఉన్నవాళ్ళకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి కట్టుకోండి అంటే ఎలా సాధ్యమని ఆయన పంచాయతీరాజ్ అధికారులను ప్రశ్నించారు గ్రామాలలో నిజమైన లబ్ధిదారులు పూరిగుడిసెలో ఉన్నవారు ఇల్లు కూలడానికి ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఆయన అన్నారు ప్రజలు ప్రతిరోజు ఆఫీసులో చుట్టూ తిరిగితే లిస్టులో మా పేరు లేదు నాకు ఇల్లు ఇప్పించండి అని అనేకమంది ప్రజలు తిరుగుతున్న రెండవ లిస్టులో మూడవ లిస్టులో మీ పేరు వస్తుందని కాలయాపన అధికారులు చేస్తున్నారని ఆయన విమర్శించారు ఇప్పటికైనా అధికారులు అధికార పార్టీ నాయకులు లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని మరియు ఇల్లు లేని వారికి ప్రభుత్వమే ఇంటి జాగా ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో కొత్తగా వృద్ధాప్య పెన్షన్లు.. ఒంటరి మహిళ పెన్షన్స్ మరియు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# ఘనంగా ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు



తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 10 : ఇల్లంతకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ జన్మదిన వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా ఇల్లంతకుంట మండల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారి జన్మదినం సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక అర్చన చేపించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.కవ్వంపల్లి సత్యనారాయణ డీసీసీ అధ్యక్షులుగా, ఎమ్మెల్యేగా ఒక వైపు పార్టీ బలోపేతంలో కీలకంగా పని చేస్తూ, ప్రజా ప్రభుత్వంలో వినూత్నంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణ అని తెలిపారు. మానకొండూరు నియోజకవర్గం లో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటిసారి గెలిచిన కవ్వంపల్లి సత్యనారాయణ . "ఎమ్మెల్యే ఆన్ వీల్స్" పేరుతో కొత్త కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా తన నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి గానూ ప్రత్యేక వాహనాన్ని సిద్ధం చేసుకున్నారు కవ్వంపల్లి. ఈ వాహనంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ. అక్కడి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తున్నారు. ప్రజల నుంచి ప్రత్యక్ష ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. రేషన్ షాపులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, స్కూళ్లను తనిఖీ చేస్తున్నారు. అధికారులతో సమావేశమై తక్షణ చర్యలు తీసుకుంటూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, పెద్ది శివ, గంగారపు మహేష్, వంగ రామకృష్ణ, బొమ్మ శ్రీనివాస్, కురిమిండ్ల చిరంజీవి, సింగిరెడ్డి గోపాల్, ఎండి లాల్ మహమ్మద్, ఎడ్ల కిషన్, గొడిశాల పరమేశ్వర్, మూడెత్తుల మల్లేష్, మర్రి వీరారెడ్డి, భోగం సాయిరాం, గురుకుంట్ల స్వామి, కంచర్ల రవి, గూడెపు ఓదెల, ఆరే రమేష్ రెడ్డి, రెడ్డి సారంగం, భోగం చిరంజీవి, రేణికుంట్ల రవీందర్, మారపెల్లి వంశీ, భోగం పృథ్వి, మారపల్లి రమేష్, దంశాని రమేష్, కొత్తూరు రాజేందర్, పి విజయ్, జక్కు కుమారస్వామి, జలేందర్ రెడ్డి, రాంబాబు, ఎం రాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఇంగ్లీష్ మీడియం చదువు.

- బడిబాట కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల ఎంఈఓ టి.మనోహర్.
- బడి బాట కార్యక్రమానికి విశేష స్పందన.
- ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్న విద్యార్థులు.
- రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా సొంత డబ్బులతో వాహనంతో మైక్ ద్వారా విస్తృత ప్రచారం.



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 10 : ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ మీడియం అనుభవిజ్ఞులైన క్వాలిఫైడ్ టీచర్లతో బోధన కొనసాగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన కొనసాగుతుందని విశాలమైన తరగతి గదులలో ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన ప్రత్యేక తరగతులతో పాటు వ్యక్తిగత శ్రద్ధ ప్రభుత్వము ఉచిత పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫాం ఉచిత మధ్యాహ్న భోజనం మనోవికాసాభివృద్ధికి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం పుస్తకాలు ఇలా ప్రభుత్వము మౌలిక వసతుల కల్పనతో పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేస్తుందని కాబట్టి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులు లక్షల రూపాయల అప్పులు చేసుకొని ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలలో సైతం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నామని అన్నారు.. మంగళవారం నాడు ఫరూఖ్ నగర్ మండలంలోని కంసాన్ పల్లి,చించోడు, చౌలపల్లి, కిషన్ నగర్,హాజీపల్లి,పీర్లగూడెం, వాచ్యతండ, కర్ణంకుంట తండా, గిరాయిగుట్ట తండాలో గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.. రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా సొంత డబ్బులు వెచ్చించి ప్రత్యేక వాహనంతో బడిబాట కార్యక్రమం ప్రచారాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు బడిబాట కార్యక్రమంలో సుమారు 71 మంది విద్యార్థులు వివిధ గ్రామాల్లో ప్రైవేటు పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరారు.. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ రసూల్ ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సర్పంచి ఎన్నికల్లో బిజెపి దే హవా.





తొలి అడుగు, కమలాపూర్, జూన్ 10 : భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల కార్యవర్గ సమావేశం ఈరోజు స్థానిక కమలాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా నాయకులు అలివేణి స్వామి రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశం మొత్తం సంబరాలు జరుపుకుంటుందని , నరేంద్ర మోడీ గారి పాలనలో దేశం సుభిక్షంగా ముందుకు సాగుతుందని, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి హయాంలో ప్రతి పల్లెల్లో అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారత్ ను పెద్దన్న పాత్రలో నిలబెట్టడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు సఫలీకృతుడు అయ్యారని ఆపరేషన్ సింధూర్ తో ప్రపంచ దేశాలు భారత వైపు తిరిగి చూసిన చేశారని తెలిపారు. రేపు రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచులుగా కమలాపూర్ మండలం లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని చెప్పారు. నరేంద్ర మోడీ గారు చేసిన అభివృద్ధి ప్రతి పల్లెల్లో కనిపిస్తుందని ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఓటేసేటందుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలు మోసపోయారని కనీసం వారికి పోటీ చేసేందుకు కాండేట్లు కూడా కరువయ్యారని ఒకవేళ ఉన్నా కూడా ప్రజా వ్యతిరేకతతో పోటీ చేసేందుకు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భయపడుతున్నారని ఉన్నారు. స్పష్టంగా భారతీయ జనతా పార్టీ వైపు ప్రజల మద్దతు ఉందని రాబోయే సర్పంచి ఎన్నికల్లో కమలాపూర్ మండల్ లో పూర్తిస్థాయిలో సర్పంచులను గెలుచుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల బూత్ అధ్యక్షులు బూత్ ప్రధాన కార్యదర్శులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు మండల నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మోదీ పాలన ఓ స్వర్ణ యుగం!బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన ఓదెలు..



తొలి అడుగు,ఇల్లంతకుంట, జూన్ 10 : మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల స్వపరిపాలన ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకిత భావాలకు ఒక 'స్వర్ణయుగం' అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన ఓదెలు పేర్కొన్నారు.మంగళవారం ఇల్లందకుంట మండల పార్టీ ఆధ్వర్యంలో మోదీ గారి 11 ఏళ్ల స్వపరిపాలన,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ.ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ పాలనలో భారత్ అభివృద్ధి, స్వావలంభన వైపు వేగంగా పురోగమిస్తోందని ఆయన అన్నారు. దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడం ద్వారా భారతదేశాన్ని ప్రతి రంగంలోనూ నంబర్-1గా మార్చే ప్రయాణం కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. నాయకత్వం స్పష్టంగా ఉన్నప్పుడు, సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు, ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడు-సేవ, భద్రత, సుపరిపాలనలో కొత్త రికార్డులు సృష్టించబడతాని మోదీ ప్రభుత్వం నిరూపించింది అని బైరెడ్డి రమణారెడ్డి పేర్కొన్నారు. 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలు, ఆర్టికల్ 370,కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నం రామ మందిర నిర్మాణం, కరోనా వంటి క్లిష్ట సందర్భాలలో సైతం మోదీ నాయకత్వం గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుంది అనీ దానికి అనుగుణంగా మండలం లో ప్రతి బూతు స్థాయి వరకు మోడీ కార్యక్రమాలను పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో సూచన చేయడం జరిగింది. దేశ ప్రధాని మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. వికసిద్భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు, మరియు ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం 11 సంవత్సరాలు చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం ప్రధాని మంత్రి అభినందనలు తెలుపుతుంది అని అన్నారు, అదేవిధంగా ఆపరేషన్ సీందూర్ మరియు చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందని కొనియాడారు రాబోయే లోకల్ బాడీ ఎన్నికలలో ఇల్లందకుంట మండలం లో బిజెపి పార్టీ అద్భుతమైన విజయాలు సాధిస్తుంది అని కార్యకర్తలు, నాయకులు ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధం గా ఉండాలి అని ప్రజా సమస్యలపై ఎప్పుడు కొట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలి అని రాష్ట్ర నాయకులు కన్నెబోయిన ఓదెలు గారు కోరారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఆరెల్లి శ్రీనివాస్, గుత్తికొండ రాంబాబు, కొత్త శ్రీనివాస్, అబ్బిడి తిరుపతి రెడ్డి, కంధాల రాజేందర్, తాళ్ల పాపిరెడ్డి, మురహరి గోపాల్, మట్ట పవన్ రెడ్డి, కొక్కుల దేవేందర్, చదువు సాయిరెడ్డి,జోడు సంపత్, మర్రి చుక్కాల్ రెడ్డి, గురుకుంట్ల సంజీవ్, బీనవేణి నాగరాజు, చల్లూరి కుమార్, బైరెడ్డి తిరుపతి రెడ్డి, పలకల కృష్ణా రెడ్డి, ఇరువాలా రమేష్,ఉప్పుల శ్రీనివాస్, గురుకుంట్ల అనిల్,బండి సాంబ రాజు, పల్లెబోయిన వెంకటేష్, బండి రాజు, జంగం సమ్మయ్య, తిప్పరబోయిన సమ్మయ్య, మొత్కూరి మహేష్, శ్రీరాముల రమేష్, అన్నారపు రాజేష్,సోమిడి రమ, వనిత, గొనె తిరుపతి రెడ్డి, గొర్రె రవీందర్,శ్రీనివాస్, రాజమహేందర్ మరియు బిజెపి కార్యకర్తలు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను దూశించే వాళ్ళైతే ఇంటింటికీ సిలిండర్లు ఎలా ఇచ్చారు..

- రాజులను పోషించే వాళ్ళు అయితే చాయి వాలా ప్రధాని ఎలా అయ్యాడు
- జనాలు కాంగ్రెస్ ను ఎందుకు గెలిపిస్తిమి అని బాధపడుతున్నారు
- 5 ఏండ్ల కాలంలో జనాలకు ఏం చేస్తారో చెప్పుకోండి..
- బీజేపీ మీద బురద చల్లితే అది మీ పైననే పడ్తతి
- బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 10 : ఈరోజు షాద్ నగర్ కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఒచ్చిన మీటింగ్ లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన మాటలకు బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ బలమైన కౌంటర్ ఇచ్చారు.. బీజేపీ పేదలను దూశించే పార్టీ అయితే 70 ఏండ్లు మీరు చెయ్యని పని ప్రతి పేద కుటుంబానికి సిలిండర్లు ఎలా ఇచ్చారని బీజేపీ రాజులను పోషించే పార్టీ అయితే ఒక చాయి అమ్ముకునే నరేంద్ర మోదీ ని ప్రధాని ఎలా అయ్యేవాడని వారన్నారు.. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ను ఎందుకు గెలిపిస్తిమి అని బాధపడుతున్నారు 5 ఏండ్ల కాలంలో జనాలకు ఏం చేస్తారో అది చెప్పుకోండి.. బీజేపీ మీద బురద చల్లితే అది మీ పైననే పడ్తతి అని వారన్నారు.. అంబేద్కర్ మీద అంత ప్రేమ ఉంటే భారత రత్న ఎందుకు ఇవ్వలేదు దళిత పట్ల వర్గీకరణ ఎందుకు చెయ్యలేదు భారత రాజ్యాంగం పై ప్రేమ ఉంటే కుటుంబ పాలన లాగా ఎందుకు మారింది 1976 లో ఎమర్జెన్సీ ఎందుకు పెట్టవలసి వొచ్చింది అని వారు హెచ్చరించారు.

# దోస్త్ ఐడీతో వస్తే ఎస్టీలకు నేరుగా అడ్మిషన్



తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 10: తెలంగాణ డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ (దోస్త్) ద్వారా ఇప్పటికి తమ కళాశాలలో 96 మందికి ప్రవేశాలు కల్పించామని నిజామాబాద్ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సైదా జైనబ్ ప్రకటించారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ దోస్త్ ఐడి పూర్తి చేసి సీట్లు పొందని ఎస్టీలు తక్షణమే తమను సంప్రదించాలని కోరారు. ఆఫ్ లైన్ ప్రక్రియ ద్వారా తమ సంస్థ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో నేరుగా అడ్మిషన్ పొందే అవకాశం ఉందన్నారు. దోస్త్ ఐడి ప్రకారం అన్ని సర్టిఫికెట్స్ తీసుకుని తమ కళాశాలలో వెంటనే సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు మీ సేవలో లేదా ఆన్లైన్ సెంటర్లలో ఎలాంటి ఫీజులు చెల్లించవద్దని, రిజిస్ట్రేషన్ సైతం తమ కళాశాలలో చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎస్టీలకు మాత్రమే సీట్లు ఉన్నాయన్నారు. బీజెడ్ సీ, ఎంజెడ్ సీ, బీబీఏ, ఎంఎస్ సీ ఎస్ గిరిజన విద్యార్థులకు సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.

## పుట్టినరోజు వేడుకలకు మొక్కలు నాటాలి....
## పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకరమైన జీవితం.





తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 10 : ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు వేడుకలకు మొక్కలు నాటాలనీ, దీంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవితం ఏర్పడుతుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య పేర్కొన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీ అంగన్వాడీ టీచర్, సామాజిక కార్యకర్త కోటోజు జ్యోతిరాణి కుమారుడు సాయికిరిటి జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, వార్డ్ అధికారులు నూనే రమేష్, రొడ్డ సురేష్, అందే రవీందర్, వెంకటరమణ, రజిత, నాగమణి, అనుషలు పలు రకాల ఔషధ మొక్కలను మున్సిపల్ ఆవరణంలో నాటడం జరిగింది. ఎవరైనా జన్మదిన, వివాహ వేడుకలకు కేకులు కట్ చేసి డబ్బులు దుబారా చేస్తే బధులు ఆరోగ్యాన్ని ఇచ్చే ప్రజాసంక్షేమాన్ని ఆశించి విరివిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి అన్నారు. జ్యోతి రాణి గత 20 ఏళ్లుగా తమ పిల్లల పుట్టినరోజుకు మొక్కలు నాటడం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా రావడం అభినందనీయమన్నారు.మరియు విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా జ్యోతి రాణిసుమారు 10,000 రూపాయల విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలను హుజురాబాద్ లైబ్రరీకి అందజేయడం జరిగిందనీ, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మండల యాదగిరి, సీనియర్ పాత్రికేయులు ఆనుమాస రాజేందర్, పరాంకుశం కిరణ్ కుమార్, గడ్డం హర్షవర్ధన్, చిలుకమారి సత్యరాజు, కె శ్రీధర్, సబ్బని వెంకటేష్, భాషబోయిన రాజు,ఆయుర్వేద వైద్యుడు సుధాకర్, అంగన్వాడీ టీచర్లు సుకన్య, సబిత, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## నూతన మెనూపై వంట సిబ్బందికి శిక్షణ



తొలిఅడుగు, జూన్ 10 : విద్యార్థులకు అందించే నూతన ఆహార మెనూపై జూలూరుపాడు కస్తూరిబా ఆశ్రమ పాఠశాల సిబ్బందికి ఒకటో రోజు మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు జె సి డి ఓ. అన్నా మనీ. ఆశ్రమ మేడం తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నూతన మెనూలో పొందుపరిచిన 15 రకాల వంటలను తయారీ విధానం పై శిక్షణ అందించారు విద్యార్థులకు శుభ్రత నాణ్యత తో కూడిన భోజనం సకాలంలో అందించాలని వివరించారు జిల్లాలోని వివిధ స్కూలకు సంబంధించిన వంట సిబ్బందికి శిక్షణ ఇచ్చారు ఈ ఈ కార్యక్రమంలో కస్తూర్బా టీచర్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కురుమ గోళ్ళలకు తీవ్ర అన్యాయం - కొమ్ము నరేష్



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 10 : తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీఠం వేస్తున్నాం అని చెప్పున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడానికి తప్ప బీసీలకు మాత్రం ఎటువంటి న్యాయం చేయడం లేదు దానికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కురుమ గొల్లలకు మంత్రి పదవి కేటాయించకపోవడమే కారణం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి రెండవ బీసీ సామాజిక వర్గం కురుమగోల్ల కులం అలాంటి కులానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వంనికి సిగ్గుచేటు అని కురుమ గొల్ల గొర్రెల పెంపకం దారుల సహకార సంగం జమ్మికుంట సెక్రెటరీ కొమ్ము నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సమితి కెసిఆర్ అధికారంలో ఉన్న రోజున కురుమలకు గొల్లలకు మంత్రి పదవి ఇచ్చి గొర్లను యూనిట్లు కేటాయించి ఒక నూతన ఉరవడికి శ్రీకారం చుట్టింది అలాంటి కుర్మలకు విడుదలవారీగా రావాల్సిన గొర్ల యూనిట్ల స్కీముని ఇవ్వకపోవడమే కాకుండా ఈరోజు మంత్రి పదవి కేటాయించకపోవడం కూడా కురుమలపై గొల్లలపై ఈ ప్రభుత్వానికి కక్షపూరితమైనటువంటి ఉరవడిగా అని చెప్పవచ్చు. కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వెంటనే మంత్రివర్గ విస్తరణలోకి తీసుకొని ఒక మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు .లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కురుమగుళ్ల బిడ్డలు ఏకమై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో కురుమ గొల్లబిడ్డల కులం ద్వారా నిరసనలు కార్యక్రమాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జింకిరి రమేష్ తనుగుల రాకేష్ నీలం సిద్దు లు ఉన్నారు.

## ఘనంగా జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశిని కోటి జన్మదిన వేడుకలు



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 10 : స్థానిక జమ్మికుంట గాంధీ చౌరస్తా లో మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి జన్మదిన వేడుకలు జిల్లా యూత్ కాంగ్రెస్ తేలకుంట్ల ప్రశాంత్ (సన్నీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి మున్సిపల్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, తనదైన శైలిలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేశారని అలాంటి మంచి మనసున్న వ్యక్తి దేశిని స్వప్న కోటి అని ఇలాగే మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుడి ఆశీస్సులు ఆయనపై ఉంచి రానున్న కాలంలో మంచి పదవులు రావాలని కోరుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బొమ్మకంటి సందీప్ హుజురాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దౌలత్ పాషా హుజురాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పంజాల అజయ్, మధు సుధీర్ తేజ రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణంలో ఘనంగా కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు





తొలిఅడుగు,హుజురాబాద్, జూన్ 10 : కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరపడమైనది. అనంతరం మానకొండూరు క్యాంప్ ఆఫీసులో నిరుపేద పిల్లలకు బుక్కుల పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్ సాయిని రవి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దామల రవి దొంగ్గేల భాస్కర్ మైస మహేందర్ మురళి దొడ్డే సదానందం పిడుగు భాగ్యలక్ష్మి ఆడెపు కిరణ్ దొడ్డే శ్రీకాంత్ శివ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి సజ్జు పంజాల అజయ్ విన్ను సన్నీ రాజ్ కుమార్ దౌలత్ పాషా సందీప్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలుగా సింగీరాల బాలలక్ష్మి ఎన్నిక



తొలి అడుగు, చిన్నకోడూర్, జూన్ 10 : మండల పరిధి చేర్లఅంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సింగిరాల. బాల లక్ష్మి కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీకి వెన్న అంటూ ఉండి ముందుకు తీసుకపోవడం ప్రజా సమస్యలపై అనునిత్యం వెన్నంటు ఉంటానని తెలియజేశారు.నాపై నమ్మకం ఉండి పదవి ఇచ్చినందుకు సిద్దిపేట ఇన్చార్జి పూజల హరికృష్ణకు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు నాతోటి మహిళ సభ్యులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్న మన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారు

- నిజామాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం లో
- టీఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లని శివ మాదిగ వెల్లడి






తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 10 : మాదిగలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా ఉంటారని టీఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లని శివ మాదిగ అన్నారు. మాదిగ సామాజిక వర్గనికి మరో మంత్రి పదవి అడ్లూరి లక్ష్మణ్ కి కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ నిజామాబాద్ జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 30సంవత్సరాల వర్గీకరణ పోరాటానికి మొదటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలు జరిపిన ప్రతి మీటింగ్ లో పాల్గొని అండగా నిలబడ్డారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే అసెంబ్లీ సాక్షిగా దేశంలో వర్గీకరణ చేసేది మొదట తెలంగాణ రాష్ట్రమే అని ముఖ్యమంత్రి చెప్పడం చెప్పిన విధంగానే వెంటనే మంత్రివర్గ కమిటీ, షమీం అత్తర్ కమిషన్ ఏర్పాటు చేయడం జస్టిస్ షెమింగ్ అత్తర్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో చట్టం చేయడం మాదిగల ఆకాంక్షల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్పీఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు టి.రాజ్ గగన్, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి దుర్గయ్య, దారి హరీష్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలి





తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 10 : జమ్మికుంట పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం(%జఎజ%) లో ఈరోజు నుండి జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ చందు మరియు పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సన జవేరియా తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట రమణ ఆరోగ్య మహిళ శిబిరానికి వచ్చిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శుక్ర వారం ఆరోగ్య మహిళా శిబిరం నిర్వహిస్తారని వైద్యురాలు సూచన మేరకు వైద్య పరీక్షలు చేసుకోవాలని సుమారు 56 రకాల వైద్య పరీక్షలు చేస్తారని ప్రతి మహిళ కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని కుటుంబం గురించి ఆలోచించే మహిళలు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడితే ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి నష్టపోకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు అలాగే వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా డ్రై డే మీద అవగాహన కల్పించారు ప్రతి మహిళ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**జమ్మికుంట ఆరోగ్య ఉపకేంద్రం1 ఆకస్మిక తనిఖీ**

డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ ఆరోగ్య ఉప కేంద్రం1 ను ఆకస్మిక తనిఖీ చేసి ఉపకేంద్రం కేంద్రం యొక్క హాజరు పట్టిక మరియు రికార్డులను తనిఖీ చేసి పేషెంట్లకు పంపిణీ చేస్తున్న మందులను పరిశీలించడం జరిగింది. ఎన్ సి డి క్లినిక్ లోని అధిక రక్తపోటు మరియు దయాబెటిస్ రోగుల వివరాలను వారికి అందుతున్న మందుల వివరాల నమోదును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,పిఓఎంసిహెచ్ డాక్టర్ సనజవేరియా , జిమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సైదాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

- రాజ్యాంగమే మా జాతులను కాపాడుతుంది. ఇది దళిత జాతుల విజయం
- చట్టం సామాన్య ప్రజలకు, పోలీసులకు సమానమే అని నిరూపించబడింది
- మహేందర్ కుటుంబానికి ప్రాణహాని ఉంది వారికీ ఏమైనా జరిగితే ఎస్సై భార్గవ్ దే బాధ్యత
- తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్







తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 10 : గత నెల రోజుల కిందట దళితుడైన బత్తుల మహేందర్ ను ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, అజయ్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంలో దళిత సమాజం విజయంగా భవిస్తున్నామనీ హుజూరాబాద్ పట్టణంలో గల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై చట్టం పై గౌరవంతో పోరాడాము ఆ పోరాట ఫలితమే ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ కానిస్టేబుల్స్ పై కేసు నమోదు చేయడం జరిగింది పోలీసులపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే పోలీస్ అధికారులు తప్పులు చేస్తే చూస్తూ ఊరుకోవద్దని తప్పకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అలాంటప్పుడే పోలీసులపై గౌరవం ఉంటుందని లేకుంటే పోలీస్ వ్యవస్థ పైనే నమ్మకం పోతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పోలీసు అధికారులు ఇప్పటికైనా అన్యాయాన్ని గుర్తించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినందుకు వారికి ప్రజల్లో గౌరవం పెరిగిందని అన్నారు. మా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన తప్పకుండా వారి పక్షాన పోరాడుతామని, మా జాతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని తప్పకుండా రాజ్యాంగం పరిధిలో పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఎస్సై భార్గవ్ ను కానిస్టేబుల్స్ ను వెంటనే సస్పెండ్ చేస్తూ అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బాధితుడు బత్తుల మహేందర్, బాధితుడి తల్లి బత్తుల శంకరమ్మ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ న్యాయవాది జీడి రవితేజ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావాహిని విద్యా చైతన్య రథంతో బడిబాట ప్రచారం



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 10 : 5 నుంచి 15 సంవత్సరాల పిల్లలందరిని మా ప్రభుత్వ బడిలో చేర్పించండని హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలో రెండవ రోజు విద్యా వాహిని చైతన్య రథం ద్వారా ఊరురా ప్రచారం నిర్వహించారు. మాకు ఒక్క అవకాశం ఇచ్చి మీ పిల్లలని మా పాఠశాలలో చేర్పిస్తే.. నిష్ణాతులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రైవేట్ కి మించి నాణ్యమైన విద్యనందిస్తూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఉచితంగా పౌష్టికాహారం, సమ దుస్తులు, షూ, సాక్స్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందిస్తామన్నారు. విద్యార్థులను మా బిడ్డల వలే చూసుకుంటూ.. ఒత్తిడి లేని వాతావరణంలో సులభ రీతిలో డిజిటల్ ఉపకరణలతో విద్య నేర్పిస్తామన్నారు. పెద్ద, చిన్న పాపయ్యపల్లి, కందుగుల, ధర్మరాజుపల్లి, కనుకులగిద్ద, జూపాక, రాంపూర్, రంగాపూర్ గ్రామస్తుల సలహాలు తీసుకుంటూ.. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయులు కేతిరి వెంకట నర్సింహారెడ్డి, చిల్లప్ప అనురాధ, తక్కలపల్లి మాధవ రావు, ఎలగందుల మమత, తిరుపతిరెడ్డి, వీరన్ననాయక్, అంబి రజని, అరిగెల శ్రీనివాస్, జానపాటి ప్రదీప్, సమ్మిరెడ్డి, చంద్రగిరి మల్లేశం, సుమతి, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత ఆర్థిక వ్యవస్థ పితామహుడు ప్రధాని మోడీ

- బీజేపీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు
- 11 ఏళ్ళ మోడీ గారి ప్రభుత్వం సంకల్పంతో సాకారం





తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 10 : పట్టణ కార్యశాల జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు అధ్యక్షతన నిర్వహించారు, దీనికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి , కొలకాని రాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రపంచంలో అతిపెద్ద 4వ ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించిందని, కరోనా వైరస్ వల్ల ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభం ఏర్పడినా మన దేశంలో మోడీ సమర్థవంతమైన సుపరిపాలన వలన ఆర్థిక అభివృద్ధి పెరిగింది అని, కరోనా కాలం నుండి ఉచిత రేషన్ బియ్యం దేశ ప్రజలకు గత ఐదు సంవత్సరాలుగా మోడీ ఇస్తున్నారని, ఇప్పుడు రాబోవు వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని మోడీ ప్రభుత్వం ఒకేసారి మూడు నెలల ఉచిత బియ్యం అందిస్తుందని ప్రజలు గమనించాలని కోరారు, మోడీ 11 సంవత్సరాల పాలనలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి వందల మంది ఉగ్రవాదులను మట్టుబెట్టారని, కేవలం మోడీ ప్రభుత్వం మనదేశ సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం వల్లనే మన సైనికులు పాకిస్థాన్ దేశంలోకి వారి ఇండ్లలోకి పోయి మట్టుబెట్టారని, మన ఆర్మీ సైన్యానికి మద్దతుగా జమ్మికుంట పట్టణ ప్రజలు ఉండాలని పిలుపునిచ్చారు, ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, కొరె రవిందర్, ఇటుకాల స్వరూప, అప్పం మధు, యగ్గని చందు, కొమ్ము అశోక్, బూరుగుపల్లి రాము, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, గండికోట సమ్మయ్య, కొండాపర్తి ప్రవీణ్, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, ఆకుల పోచయ్య, విజేందర్, శరత్, కేశ స్వరూప, కనుమల్ల లక్ష్మి, కొంండ్ర సులోచన, కేశపురం శ్రావణి, పత్తి జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ పట్టణంలో ఘనంగా కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు





తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 10 : హుజురాబాద్ పట్టణ కేంద్రంలో గల అంబేద్కర్ చౌక్ వద్ద కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ 60వ జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. వారు అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు, చల్లూరి విష్ణువర్ధన్. మేకల రాజ్ కుమార్. సందీప్. అరుణ్. మండలం ప్రధాన కార్యదర్శ, పంజాల రాజు. అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ, రేవంత్. యూత్ కాంగ్రెస్ నాయకులు, సంపత్. రామ్మోహన్. సాయి. బన్నీ సాయి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలి.

**– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**



తొలిఅడుగు, ధర్మపురి, జూన్10 : వెల్గటూర్:వెల్గటూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గోపతి జనార్దన్ అధ్యక్షతన బిజెపి మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన వికసిత్ భారత్ లక్ష్యంగా దేశంలో సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశం నాలుగవ స్థానానికి చేరుకుందని రానున్న రోజుల్లో అమెరికా,జర్మనీ తర్వాత అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతుందని అన్నారు. 11 ఏళ్ల పాలనలో దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తీసుకువచ్చిన ఉచిత సిలిండర్, ఇంటింటికి మరుగుదొడ్డి, గత అయిదేళ్ళుగా ఉచిత బియ్యం పంపిణి, కిసాన్ సమ్మాన్ నిధి,అసంఘటిత కార్మికులకు ఏడాదికి 12 రూపాయలకే బీమా, బేటీ పడావో బేటీ బచావో, పెద్దనోట్లు రద్దు లాంటి సంక్షేమ పథకాలను అమలు చేసి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందే విదంగా కృషి చేస్తున్నారని అన్నారు. మరోపక్క 370 ఆర్టికల్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ,జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వే లైన్ ల అభివృద్ధి, ఇవాళ జమ్ము కాశ్మీర్ లో కొండల మధ్య రైళ్లు పరుగెడుతున్నాయంటే మోడీ గారి చొరవవల్లనేనని అన్నారు.మోడీజీ తీసుకొచ్చిన అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటింటికి ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు కృషిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. బిజెపి రాష్ట్ర శాఖ సూచన మేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి బూతులో కనీసం 11 మొక్కలు నాటి వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా కోటిలింగాల ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆత్మనిర్బర్ లో భాగంగా మేక్ ఇండియా,మేడ్ ఇండియా,స్కిల్ ఇండియా లాంటి పథకాల ద్వారా భారతదేశం సొంత పరిజ్ఞానంతో ఆపరేషన్ సింధూర్ లో ప్రయోగించబడిన బ్రహ్మోస్ మిస్సైల్స్ ప్రపంచాన్ని నివ్వెర పోయేలా చేశాయని అన్నారు.ఇట్టి సమావేశంలో శక్తి కేంద్రాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు పారువెల్లి జీవన్ రావు,దనిశెట్టి సత్తన్న, భూమేష్, సంగ వెంకటగిరి, చక్రపాణి, శేఖర్, సుమన్, కిరణ్,పరమేష్, అశోక్, మహేష్,నరేష్,తిరుపతి, శంకర్, రాజయ్య, పుష్పలత, రాజవ్వ,నిఖిల్,ఎడ్ల తిరుపతి,బోధకుంట తిరుపతి,జితేందర్, రాజానర్సు,మొగిలి, ఈశ్వర్, నరేష్ చారీ, ఇండ్ల రాజేందర్,శ్యాం సుందర్,శివ తదితరులు పాల్గొన్నారు..



## పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారు..

- బీజేపీ నేతలపై మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు..
- రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది..
- ట్రంపు మాటలకు తోక ముడిచిన నరేంద్ర మోడీ
- పాకిస్తాన్ పై యుద్ధం ఎందుకు ఆపాల్సి వచ్చింది
- కాంగ్రెస్ ఎప్పుడు మతాలు, కులాలపై రాజకీయం చేయదు
- కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లతో ప్రయోజనం శూన్యం
- దేశ రక్షణకు పాటుపడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్
- టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 10 : షాద్ నగర్ / అమెరికా అధ్యక్షుడు ట్రంపు మాటలకు భారత ప్రధాని నరేంద్ర మోడీ తోకముడిచి పాక్ పై చేస్తున్న యుద్ధాన్ని నిలిపివేయడం ఎంతవరకు సమంజసం అని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. మంగళవారం షాద్ నగర్ పట్టణంలోని హీడెన్ ఫంక్షన్ హాల్ లో జై బాపు..జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నందిగామ మండల కేంద్రం నుండి షాద్ నగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ నేతృత్వంలో భారీ గజమాలతో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఘనంగా సత్కరించారు. షాద్ నగర్ క్యాంపు కార్యాలయం నుండి చౌరస్తా మీదుగా సభా ప్రాంగణం వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. ముఖ్య కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పాకిస్తాన్ పై యుద్ధం ఎందుకు ఆపాల్సి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాటలకు నరేంద్ర మోడీ తోక ముడుచుకొని యుద్ధం నిలిపివేశారని ఆరోపించారు. ఇందిరాగాంధీ హయాంలో పాకిస్తాన్ కు చెందిన 92 వేల మంది సైనికుల ముక్కు నేలకు రాయించిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని ధీమా వ్యక్తం చేశారు. యుద్ధం వల్ల కోల్పోయింది ఏమిటి.. సాధించింది ఏమిటనే విషయాలపై నేటి వరకు కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మతాలు, కులాల మధ్య రాజకీయ చిచ్చుపెట్టి పబ్బం గడుపుకునే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రధానమంత్రి పదవిపై ఉన్న వ్యామోహం దేశ ప్రజలపై నరేంద్ర మోడీకి ఎందుకు లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లతో ఎలాంటి ప్రయోజనం లేదని మండిపడ్డారు. కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణకు చెందిన ఇద్దరు ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం ఓట్ల కోసమే తప్ప ప్రజా సంక్షేమం కోసం ఎలాంటి ప్రయత్నాలు చేపట్టడం లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకువస్తుంటే వాటిని స్వాగతించాల్సిన నేతలు విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భౌగోళిక కలిగిన భారతదేశాన్ని శాంతి యుతంగా కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంటే అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం దాన్ని వక్రీకరించే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. భారతదేశ పౌరులుగా ఉన్న ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. దేశ పార్లమెంట్లో హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగంపై నోటికొచ్చినట్లు మాట్లాడితే నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. దేశ ఆర్థిక నేరగాళ్ల కు కొమ్ముకాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాల్సిన రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. దేశ సంపద మూడు శాతం వ్యక్తుల్లో 40 శాతం, 50 శాతం వ్యక్తుల్లో 50 శాతం సంపద ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన సర్వే శ్రీకారం చుట్టడంతో పాటు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. దేశ సమగ్రతకు తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం మనందరిపై ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.

**దేశాన్ని ఒక్క తాటిపైకి తీసుకురావాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

త్యాగాలకు పెట్టింది పేరుగా కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ సూచించారు. దేశాన్ని ఒక తాటిపైకి తీసుకురావాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని.. ఆ దిశగానే భారత్ జోడోయాత్రను రాహుల్ గాంధీ చేపట్టినట్లు గుర్తు చేశారు. ఆర్థిక నేరగాళ్లను ప్రోత్సహిస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని, దేశ ప్రజలను పేదరికంలోకి నెట్టివేసేందుకు కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిస్వార్థంగా పని చేస్తుందని వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే పదేళ్లు కెసిఆర్ పరిపాలించి అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ నుండి మొదలుకొని ఎమ్మెల్యే స్థాయి వరకు ఉన్న నేతలు ప్రజలను నిలువు దోపిడిగా దోచుకొని విదేశాల్లో దాచుకున్న సంగతి మనందరికీ తెలుసని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందని సూచించారు. గతంలో షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించిన ప్రతాప్ రెడ్డి నాయకత్వ చతురత్వం లేకనే ఓటమిపాలు అయ్యారని విషయాన్ని గమనించాలని సూచించారు. నేడు అలా కాకుండా అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

**స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయండి**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని సూచించారు. మహిళల అభ్యున్నతి కోసం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరెన్నో పథకాలను తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ, పెట్రోల్ బంకులు, విద్యుత్ వంటి సంస్థలను బలోపేతం చేసేందుకు మహిళలకు వాటిలో తగిన ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని పదేళ్లు పేదలను అనేక ఇబ్బందులకు గురి చేశారని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని గుర్తు చేశారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసిన ఘన చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. మంత్రివర్గ విస్తరణలో సైతం అన్ని వర్గాల ప్రజలకు తగిన ప్రాధాన్యత ఇచ్చామని, ఇందిరా శక్తి ద్వారా మహిళలను కోటీశ్వరులుగా చేస్తున్నామని వివరించారు. షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో కృషి చేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి బహుమతిగా ఎమ్మెల్యేకు ఇవ్వాల్సిన అవసరం మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, ఇన్చార్జీలు తారా సింగ్, జైపాల్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్యాంసుందర్ రెడ్డి, విశాల శ్రావణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల పార్టీల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, జంగ నర్సింలు, చల్లా శ్రీకాంత్ రెడ్డి, వీరేష్, కృష్ణారెడ్డి, రాజు, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య, మున్సిపల్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, నేతలు సయ్యద్ సాదిక్, దంగు శ్రీనివాస్ యాదవ్, చంది తిరుపతిరెడ్డి, జమ్రుద్ ఖాన్, మహమ్మద్ ఇబ్రహీం, అందే మోహన్, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లింగారెడ్డి గూడా అశోక్ లు పాల్గొన్నారు..